

# టచ్ మీ నాట్

## ఛుక్ ఛుక్ ... ఛుక్ ఛుక్.. ఛుక్ ఛుక్... చుక్ ఛుక్..

–'తపతి'

పసిపాపను ఒడిలో వేసుకుని నిద్రపుచ్చే కన్నతల్లిలా జోలపాటతో ఉయ్యాలలూపుతూ రైలు ముందుకు సాగుతోంది.

రైలుతోపాటే తామూ ముందుకు సాగాలని ప్రయత్నించే కొండలూ, కోనలూ తన ప్రియతమ నేస్తాలను మరపిస్తూంటే.

రైలు కిరువైపులా చల్లగాలికి తలలూపుతూ వెనక్కి పరుగెడుతున్న చెట్లూ.. చేమలూ తనకు విషాదంగా వీడ్కోలుచెప్తూ పూలు రాలుస్తూన్న పెరటిలోని పారిజాత వృక్షాలను తలపుకి తేగా, చెంపకు చేయిఆన్చి చారడేసి కళ్ళను విప్పార్చి సంభ్రమంగా చూస్తోంది పూర్ణిమ.

పల్లెలోనే పెరిగిపెద్దయిన పూర్ణిమకు అదే తొలి రైలు ప్రయాణం. రైలుతో పాటు ముందుకు సాగాలని పరుగులు తీస్తూ... వెనుకకు జారిపోతూన్న ప్రకృతి శోభను పసిపాపలా పరవశంగా చూస్తోంది.

అరగంట రైలు ప్రయాణంతో అయిన వాళ్ళందర్నీ వదిలి ఒంటరిగా భర్తవెంట వెళ్తూన్న బాధనూ - భయాన్నీ తాత్కాలికంగా మరచిన పూర్ణిమ ప్రసన్న వదనం వికసించే కుసుమంలా వింతశోభతో వెలిగిపోతూంటే కార్తీక్ మనసు మధురమైన ఊహలతో మత్తెక్కిపోయింది.

ఆమె అమాయకత్వంలోని అందాన్నీ ఆ అందానికి వన్నెతెచ్చిన ఆమె కళ్ళలోని కాంతినీ మైమరపుగా చూస్తున్నాడు కార్తీక్.

బయలుదేరినపుడు దుఃఖోద్వేగంతో కందిపోయిన ఆమె ముఖారవిందాన్నిచూసి కలవరపడిన కార్తీక్ మనసు నెమ్మదిగా స్థిమితపడింది.

క్షణక్షణానికీ ఆమెను హృదయానికి హత్తుకుని ముద్దులతో ముంచెత్తాలనే వెర్రి కోరిక ఉత్తుంగ తరంగంలా ఎగసిపడుతూంటే.

తనని తాను నిగ్రహించుకోవాలని కార్తీక్ తమకంగా పూర్ణిమ చేతిని అందుకుని ఆర్తిగా ముద్దుపెట్టుకున్నాడు.

ఆ స్పర్శతో ఈ లోకంలోకి వచ్చిన పూర్ణిమ ఎదురుగా బెర్తుపై ఉన్న వృద్ధ దంపతులనుచూసి సిగ్గుల మొగ్గయి ముకుళించుకుపోయింది.

తాకగానే 'టచ్ మీ నాట్'లా ముడుచుకుపోయే ఆమె మనసుని ఎలా వికసింపజేయాలో అంతుబట్టని ఆలోచనల మధ్య ఊగిసలాడుతూ వెనక్కి చేరబడి కళ్ళు మూసుకున్నాడు కార్తీక్.

మిత్రుని బలవంతంతో కార్తీక పౌర్ణమినాడు వాళ్ళ ఊరికి వనభోజనాలకు వెళ్ళాడు. అక్కడ అమనిరాకలా తన జీవితంలోకి మేంచేసిన సౌందర్యదేవతే పూర్ణిమ.

పేరుకి తగ్గట్టు పూర్ణిమ ఉనికి కూడా వెన్నెలంత హాయిగా ఉంటుంది.

కల్మషమంటని మనస్సూ, పెదవి వీడని చిరునవ్వూ, కల్లాకపటమెరుగని కలుపుగోలు తనమూ కలబోసుకుని రూపు దిద్దుకున్న కుసుమ కోమల సౌందర్యమే పూర్ణిమ అంటారు తెలిసిన వాళ్ళంతా.

కార్తీక్ దృష్టిలో మాత్రం మొదటి చూపులోనే మనసు దోచుకున్న ముగ్ధ మోహన లావణ్యం ఆమెది.

వనభోజనాల పంక్తిలో వరుసగా నెయ్యి వడ్డిస్తూ కార్తీక్ ముందుకి వచ్చింది పూర్ణిమ.

ఎర్రటి జరీ అంచున్న ఆకుపచ్చని పట్టుపరికిణీ పాదాలపై జీరాడుతూండగా, గోరింటాకుపెట్టిన పచ్చని పాదాలు చిరు అందాల సవ్వడితో పద్మాల్లా పలకరిస్తూంటే అప్రయత్నంగా తలెత్తిన కార్తీక్ అసంకల్పిత చర్యలా రెప్పవేయడం మరచిపోయాడు.

చూపులో చూపుతో చిక్కుకుపోయిన పూర్ణిమ. "ఆకులో నెయ్యి. రసంలా జారిపోతోంది!" అంటూ పరిహాసమాడిన స్నేహితురాలి మాటలతో సిగ్గుల మొగ్గయి అక్కడి నుండి పారిపోయింది.

అలా వనభోజనాల సందడిలో ఉసిరి చెట్టుకింద నేతిధార కలిపింది తామిద్దర్నీ.

చూపులు కలిసిన శుభవేళకు పెద్దల ఆశీర్వాదం తోడై మూడు నెలలు తిరక్కుండానే మూడుముళ్ళ బంధంతో జీవితాలను ముడివేసుకుని తమ పొదరింటికి బయల్దేరారు పూర్ణిమా..కార్తీక్.

ఎదుటి బెర్తుమీది బామ్మగారు ఆప్యాయంగా ఒలిచిపెడుతూన్న కమలాపండుతొనల్ని రసానుభూతితో ఆరగిస్తూన్న తాతగారు కార్తీక్‌లోని ఆరాటాన్ని కనిపెట్టినట్టుగా బామ్మగారి చెవిలో గుసగుస లాడుతూ గుబురు మీసాల మధ్య గలగలా ఓ నవ్వు రువ్వారు.

ఆ నవ్వుతో ఉలికిపాటుగా కళ్ళు తెరిచిన కార్తీక్ మనసులో, తననుచిన్నప్పటి నుండీ అల్లరీ, ఆకతాయి చేష్టలలో ఆదుకున్న తాతయ్య రూపం కదలాడింది.

'అవును!' అంతగా అవసరమైతే తన సమస్యకు సరైన పరిష్కారం తాతయ్య తప్పకుండా చూపగలరు. తను అసలైన తాతయ్యను మరిచిపోయి పూలిష్‌గా ఆలోచిస్తూ బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాడు.

సమస్యకు పరిష్కారం దొరికిన కార్తీక్, ప్రయాణపు ఆహ్లాదానుభూతితో పూర్ణిమా తమపొదరింట అడుగు పెట్టారు.

తమ ఇంటికి వచ్చి మూడు నెలలు కావస్తున్నా ఏకాంతంలో సైతం ఇంకా మొగ్గలా ముడుచుకుపోతున్న పూర్ణిమను చూస్తూంటే.

'ఈ రోజుల్లో కూడా ఇంత అమాయకంగా పెరిగిన అమ్మాయిలుంటారా!' అనే ఆశ్చర్యంతో ఆ విడీవీడని అందాల రాశిని ఆరాధనగా చూస్తూ ఎన్నో రాత్రులు నిద్రకు దూరమైపోయాడు కార్తీక్.

సినిమాలుచూస్తే ఏమైనా మార్పు వస్తుందేమోననే ఆలోచనతో రోజుకో సినిమాకు తీసుకెళ్ళటం మొదలెట్టాడు.

సినిమా అనగానే సంబరంగా బయలుదేరుతుంది. పౌరాణిక సినిమాలయితే సరదాగా చూస్తుంది. ఇప్ప



దొస్తున్న కొత్త సినిమాలైతే మాత్రం శృంగారం శృతిమించినపుడల్లా

"ఛీ ఇంతమంది జనాల మధ్య ఇలాంటివి చూడటమేంటి అసహ్యంగా!" ఇంటికెళ్ళి పోదామంటూ చెవిలో నసపెడుతుంది.

నెల రోజులు గడిచేప్పటికి సినిమాకెళ్దామంటే చాలు "వద్దండీ!" అంటూ మొహం పుల్లగా పెట్టేస్తోంది.


'ఎంత పల్లెటూర్లో పెరిగితే మాత్రం మరీ ఇంత జడత్వమా!' అని అశాంతిగా జుట్టు పీక్కుంటూంటే...

"అయ్యయ్యో! తలనొప్పా ఏంటండీ!"అంటూ ప్రేమగా అమృతాంజనంరాస్తి తలమర్ధనా చేస్తుంది. సుతారంగా తలపడుతూన్న చేతులనూ, లయగా కదలాడే అందాలనూ చూస్తూ మనసు గతితప్పిన కార్తీక్, "అలా కాదోయ్ ఈ నొప్పి ఇలా కానీ తగ్గదు" అంటూ, మెత్తని గుండెల మధ్య మోమును దూర్చి తమకంగా తడుముతూంటే..

బిడియంతో బిక్కచచ్చిపోయినట్లు బొమ్మలా బిగుసుకుపోయేది పూర్ణిమ.

తన చర్యకు ప్రతిస్పందించకుండా పరాయివాడిలా ఎందుకు బిగదీసుకుపోతుందో ఎంతకీ అంతుబట్టకుండా

# తెలివైన కాజోల్



'నేను త్వరలో పెళ్ళిచేస్కోబోతున్నాను కాబట్టి మీ చిత్రం చేయలేను' అని ఓ నిర్మాతకి చెప్పిందిట కాజోల్. దీని ఆధారంగా ఓ ఆసామి 'అయితే మీ పెళ్ళి అజయ్ దేవగన్‌తో ఖరారైనట్టేనా' అని యమ ఉత్సాహంగా అడిగాట్ట. అందుకు కాజోల్ 'ఆ సినిమా చెయ్యడం నాకిష్టంలేదు కాబట్టి అలాచెప్పి తప్పించుకున్నాను. నిజంగా నా పెళ్ళి నిశ్చయమైతే గొంతెత్తి మరీ అరిచి అందరికీ చెప్తాను' అంది.

సరే బాగానే ఉంది. పెళ్ళి ఎవరితో? అజయ్‌దేవగన్ తోనా? మరింకొకరితోనా అనే మాటని మాత్రం దాటేసింది కాజోల్!

-మౌర్య.

ఉంది కార్తీక్ మనసుకు.

మామూలప్పుడు ముద్దుగా కబుర్లు చెప్తుంది. ఆరుబయటకు తీసుకెళ్తే చిన్నపిల్లలా చెట్టాపట్టాలేసుకుని సంబరంగా నడుస్తుంది. కమ్మగా వంటచేసి ప్రేమగా వడ్డిస్తుంది.

"నువ్వు తినిపించవా!" అని గోముగా అడిగితే.. అమ్మలా అప్యాయంగా కొసరికొసరి తినిపిస్తుంది.

మంచి మూడ్‌తో దగ్గరకాబోతే మాత్రం 'టచ్ మీ నాట్'లా ముడుచుకుపోతుంది.

మూర్ఖంగా ముందుకుసాగితే అసహ్యించుకుంటుందేమోననే భయంతో అతి ప్రయత్నమ్మీద తననితాను నిగ్రహించుకుంటాడు.

ఒకసారి సైకియాట్రిస్ట్‌కు చూపించటం మంచిదేమోననే ఆలోచన వచ్చినా..ఎందుకో మనసొప్పలేదు.

చివరి ప్రయత్నంగా తాతయ్యకు అంతాచెప్పి ఆపైన చూద్దామనే భావంతో తాతయ్యను రమ్మని లెటరు వ్రాశాడు.

మూడో నాటికల్లా నాన్నమ్మతో కూడా ఊడిపడిన తాతయ్యను చూడగానే ఎంతో సంబరపడిపోయాడు కార్తీక్.

తన తాతయ్య అమ్మమ్మే వచ్చినంతగా ఆనందించింది పూర్ణిమ.

కాఫీ. ఫలహారాలుసేవించి సేదతీరాక ఆరుబయట లానులోకూర్చుని కార్తీక్ చెప్పిందంతా విన్నారు తాతగారు.

'ఓరి నీ ప్రతాపం చల్లగుండా!' అన్నట్టు మనవణ్ణి చూసి పకపకా నవ్వారు తాతగారు.

"ముల్లుని ముల్లుతోనే తీయాలిరా పిచ్చినాన్నా! చిన్నప్పుడో యాక్సిడెంట్లో తల్లీతండ్రిని కోల్పోయి అమ్మమ్మా, తాతయ్యల దగ్గర పుత్తడి బొమ్మలా పెరిగింది పూర్ణిమ.

అది సినిమాలూ.. షికార్లూ ఎరుగని పల్లెటూర్లో, ఏదో ప్రైవేటుగా మెట్రిక్ పాసయిందన్నమాటే గానీ బొత్తిగా లోకం ఎరుగని పిల్ల. అయినా అసలు లోపమెక్కడో నాకర్థమైందిలే! మూడోనాటికల్లా నీ తపస్సు ఫలించేలా నేను చేస్తానుగా!" అంటూ రంగ ప్రవేశానికిలేచారు తాతగారు.

లోపలికి అడుగుపెట్టీ పెట్టగానే, "ఏమోయ్ శాంతా! ఈ బాత్‌రూమ్ చూశావుటోయ్- ఎంతబావుందో! చూడగానే సరిగంగ స్నానాలు చెయ్యాలనిపిస్తోంది రావోయ్!" అంటూ ఓగావు కేకపెట్టారు.

ఆయనగారి కేకలకి ముందుకాస్త అదిరిపడినా. అరవయ్యేళ్ళ సాన్నిహిత్యంతో అసలు సంగతి గ్రహించగలిగిన మామ్మగారు కూడా, "అవును సుమండీ! ఎంచక్కా బాత్ టబ్ కూడా ఉంది. చిన్న పిల్లాడిలా టబ్ బాత్ కూడా చేయొచ్చు." అంటూ ముసిముసి నవ్వులు చిందించారు.

"భలేదానివోయ్! నిన్ను కావాలని కట్టుకుని ఇంత దూరం వెంటేసుకొచ్చింది ఇందుకటోయ్? అన్నింటా నాకు తోడూ - జోడుగా ఉంటావని కదా!" అంటూ శాంతమ్మగారి చేయిపట్టుకుని బాత్‌రూమ్‌లోకి లాక్కెళ్ళారు.

అమ్మమ్మ తులసి పూజలకూ, తాతయ్య పురాణ కాలక్షేపాలకూ అలవాటుపడిన పూర్ణిమకు ఈ సన్నివేశం పెద్దషాక్‌లా తగిలింది.

వాళ్ళనలా తలుపేసుకోనిచ్చి "మనం కూడా ఎంచక్కా కలిసిచేద్దామా!" అంటూ చిలిపి నవ్వుతో పూర్ణిమ చేయి పట్టుకున్నాడు కార్తీక్.

అప్పటికే షాక్‌తో చెమటలు పట్టిన పూర్ణిమ అదిరే పెదాలతో "ఇంకా..ఇంకా వంటకాలేదు." అంటూ బెదురుగా చేతిని గింజుకుంది.


"సరే! ప్రస్తుతానికి...! అంటూ హృదయానికి హత్తుకుని పూర్ణిమ మెడ వంపులో గాఢంగా చుంబించాడు.

షాక్ మీద షాక్‌తో ఒళ్ళంతా జలదరించిపోయింది పూర్ణిమకు.

"పూర్ణిమా! కాస్త తువ్వాలివ్వమ్మా!" అన్న మామ్మగారి పిలుపుతో తడబాటుగా తుండుతెచ్చి అందించింది.

"నాక్కూడా మరోటి తెచ్చిపెట్టమ్మా!" అన్న తాతగారి మాటలతో మొహం మంతెన పూవులా కందిపోగా.

మరో తుండుఅందించి అదిరేగుండెలతో వంటగదిని చేరుకుంది.




కే.బాలరాజు, గ్రాఃగుండ్లెగూడెం, మంఃఆలేరు, జిల్లాఃనల్గొండ-508 101.

వంట చేస్తోందన్న మాటే గానీ మనసులో ఆ సన్నివేశం పదేపదే కదలాడసాగింది.

వంటపూర్తి కాగానే కార్తీక్ ఎక్కడ వస్తాడోననే భయంతో గబగబా స్నానం పూర్తిచేసి వడ్డనకు సిద్ధంచేసింది.

"అవును కానీ మనవడా! లంకంత మేడలో ఎక్కడా వీ.సీ.పీ. ఉన్న జాడే లేదేంటీ!" అంటూ భోజనాల మధ్యలో దీర్ఘంతీశారు తాతగారు.

"మీ మనవరాల్ని సినిమా హాలుకు తీసుకెళ్తే మధ్యలో బాలేదు ఇంటికెళ్ళిపోదామంటూ గొడవపెడుతుంది. ఇంక ఇంట్లోనే సినిమాలు చూపిస్తే అమ్మమ్మ దగ్గరకెళ్ళిపోతానని పెట్టే బేడా సర్దుకుంటుందేమోననే భయంతో..." అంటూ నసిగాడు కార్తీక్.

"భలేవాడివేనోయ్! ఇప్పుడొస్తున్న సినిమాలు నలుగురి మధ్యాకూర్చుని చూసి ఆనందించేలా ఉన్నాయా! అదే వీ.సీ.పీ అయితే బాగున్న దగ్గర మళ్ళాచూడొచ్చు వద్దను కుంటే ముందుకు తిప్పేయొచ్చు."

"బెడ్ రూమ్‌లో పెట్టుకున్నారంటే హాయిగా పడుకుని మరీ చూడొచ్చు. పెద్ద ఎలక్ట్రానిక్ ఇంజనీరువి కదా! ఆరడుగుల ఎత్తూ మూడంగుళాల మీసమూ ఉండగానే సరిపోయిందా! ఆ మాత్రం బుర్రకూడా లేకపోతే ఇంకెందుకు పనికొస్తావోయ్!" అంటూ ఓ విసురు విసిరి భోజనాలవ్వగానే బజారుకి బయల్దేరదీశారు.

వీ.సీ.పీ.తో పాటే నాలుగు క్యాసెట్లు కూడా తెచ్చి, ముందుగా సీతారామయ్యగారి మనవరాలుతో ప్రారంభోత్సవం చేశారు తాతగారు.

ఆ సినిమా చూస్తున్నంత సేపూ పూర్ణిమనే గమనిస్తున్న తాతగారు." ఈ కుసుమ కోమలత్వాన్నిచూస్తూ గుట్టు చప్పుడు కాకుండా మూడునెలలు ఓపిక పట్టిన నువ్వెక్కడి మగాడివిరా నాయనా! నీ ప్రేమ చల్లగుండ!" అంటూ మనవణ్ణి ముద్దుముద్దుగా మొట్టికాయలేశారు.

అది పూర్తికాగానే 'సీతారత్నంగారి అబ్బాయి' క్యాసెట్ పెట్టి "ఇంక మేం పడుకుంటాం. మీరు చూడండమ్మా!' అంటూ తమ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపేసుకున్నారు.

ఇప్పుడే వస్తానంటూ, ఐదు నిముషాల్లో ఒకప్లేటు మిక్చరూ, రెండు వేడివేడి టీ కప్పులతో వచ్చాడు కార్తీక్.

ఒక కప్పు పూర్ణిమ కందించి తనుకూడా త్రాగుతూ మధ్య మధ్య తన చిన్ననాటి అల్లరి కబుర్లు చెప్పసాగాడు.

క్రమక్రమంగా పూర్ణిమలో కన్పిస్తొన్న తేడాను గమనించిన కార్తీక్, సన్నని నడుమువంపులో చేయివేసి దగ్గరకు తీసుకున్నాడు.

ఇది-వరకటిలా మరీ బిగుసుకుపోకుండా కాస్త రిలాక్స్‌డ్‌గా కన్పించింది పూర్ణిమ.

'ఒక్కపూట ట్రీట్‌మెంట్‌తోనే ఇంత మార్పు తీసుకొచ్చిన తాతయ్య నిజంగా జీనియస్' అనుకున్నాడు.

పారిజాత మొగ్గలాంటి పూర్ణిమ మనసులో అంతకు ముందెరుగని అనుభూతుల అలజడి మొదలయింది.

సిగ్గూ - బిడియమూ కలగలసిన కలవరపాటుతో మాటలురాని ముగ్ధలా చిరుకంపనలతో అతని గుండెల్లో మొహం దాచుకుంది.

అలా...అలా మూడో రోజు సాయంత్రానికల్లా సిగ్గు పరదాల మధ్య నూతన వధువులా. బుగ్గల్లో కెంపులు పొదిగిన కొత్త అందాలతో అపర రతీదేవిలా తయారైంది.

ఆ రాత్రి పడకగదిని పూలమాలల మధ్య పుష్పక [illegible]లా అలంకరించారు మామ్మగారు.

[illegible] మూడునెలల తపస్సు ఫలించబోతోందనే [illegible]ద్వేగంతో ఒడలంతా జ్వలిస్తూన్న మధుర స్పందనల మధ్య ఉక్కిరి బిక్కిరైపోతున్నాడు కార్తీక్.

ఆ క్షణం ఆమె తలపే వెన్నెలంత హాయిగా మదూపమంతతీయగా ఉంది.

ఇంత కాలం తనలా ఉండగలిగాడో తెలీని ప్రణయోద్వేగంతో వివశుడైన కార్తీక్ పూలమాలల మధ్య పూబోణిలా ఉన్న పూర్ణిమ మోముపై ముద్దులు కురిపించాడు.

ఆ గాఢ పరిష్వంగంలోని మధురానుభూతితో అప్పుడే రేకులు విప్పుతూన్న పారిజాతంలా శృంగార పరిమళాలు వెదజల్లుతూ వీడని సిగ్గుతెరల మధ్య ఆర్తిగా అతనిని అల్లుకుపోయింది పూర్ణిమ.

ఆమె ప్రతిస్పందనతో పరవశించిన కార్తీక్ హద్దులు దాటిన మోహావేశంతో అడ్డుగా ఉన్న అభ్యంతరాలను సున్నితంగా తొలగిస్తూ వలపు వెన్నెల జాలువారగా ప్రణయ తంత్రులను శృతిచేయసాగాడు.

అప్పుడే సెన్నారు వారి కత్తెరలా తలుపు తట్టారు తాతగారు.

బట్టల్ని సరిచేసుకుని ఓరగా తలుపు తీశాడు కార్తీక్.

మీకొక అపురూపమైన కానుక తెచ్చానురా మనవడా!' అంటూ ఓ సీల్డ్ కవరు అందించారు.

ఆ బహుమతినందుకున్న కార్తీక్ తాతయ్య సమయస్ఫూర్తికి మనసులోనే అంజలి ఘటించాడు.

తెల్లారేటప్పటికి పరిపూర్ణంగా వికసించిన పారిజాతమై కార్తీక్ యెదపై అలసటగా సొలిపోయింది పూర్ణిమ.


శ్రీమతి నట్టి శివపార్వతి
పైఫాఫ్: ఎన్.ఎస్.పి.రావు, డిడిఎమ్.,
నాబార్డ్, 57-10-14/ఏ
న్యూ పోస్టల్ కాలనీ
విజయవాడ-6.




కొన్ని ఆహార పదార్థాల గురించి చెప్తూ "మామిడిపండు ఫలాల కిందకు వస్తుంది, దోసకాయ కూరగాయల కిందకు వస్తుంది. మరి గుడ్డు దేనికిందకు వస్తుంది" అని అడిగారు శ్యామలని టీచర్.

"కోడికింద" బదులిచ్చింది శ్యామల.

-పాలుమూరి సంపత్‌కుమార్
ఇ.నం.3-8-17, రేచర్లపేట,
కాకినాడ-533 003.




బి.సుధీర్, మి-39/15, ల్యాబ్ క్వార్టర్స్, కంచన్‌భాగ్, హైదరాబాద్-500 058.